

తుప్పుక్కున ఉమ్మి, కుడి చేత్తో తన బుగ్గమీద రాసుకుంది.

అది చూసి నాగులు తన బుగ్గ తడుముకున్నాడు. తిరనాళ్ళలో గంగ కొట్టిన దెబ్బ గుర్తు వచ్చింది. నాగులుకి అతని తండ్రి చనిపోతూ అంట గట్టిన పెద్దరికం గంగ ముందు అప్పుడప్పుడు చిన్నబోతుంది.

కోమటి సుబ్బయ్య తూనిక త్రాసు ముందు కూర్చుని, చెప్పాలకు వచ్చిన వాళ్ళకు సామాన్లు పొట్లాలుగా కట్టి ఇస్తున్నాడు. సుబ్బయ్య వయసులో ఏభై దాటినవాడైనా, సరదాగా ఉన్న వాళ్ళతో చతోక్తులు విసరడం అతనికో అలవాటు. కొంచెం చెవుడేమో—ఏమన్నా సర్కుకు పోతాడు. వచ్చిన గంగను చూసి, "ఏం గంగా?" అని బొంగురుగా పలికాడు.

"గంగా వేడు! గింగా వేడు! ముందు చెప్పాలియ్యి!" అంది గంగ.

"అబ్బో! వేడి మీదున్నావే!" అని దిమ్మడం లాంటి తన చేతి వాచీ చూసుకుని, "ఇంకొంచెం ఉండు! నీ పని తరవాత చూస్తాను!" అని, పక్కకు తిరిగి, డబ్బులపెట్టె పక్కగా ఉన్న ట్రాన్సిస్టర్ ఆన్ చేసి, "విను విను, నీ కోపమంతా పోతుంది. మంచి పాట లొస్తున్నాయి!" అన్నాడు నవ్వుతూ.

"సరే, అదలా ఇనిపిస్తాదిలే కాని, ముందల సరుకులు కట్టు. అన్నట్టు, మరిసిపోయాను—మంచి వాసన సబ్బులున్నాయా?" అడిగింది.

"ఆఁ... ఏంటిని సరసాలు కావాలా?"

"అబ్బ! దొంగ వచ్చినోడికి సెప్పుడా కొంత!" సెప్పుదిగా గొణుక్కుని, "కాదుం మంచి వాసన సబ్బులున్నాయా?" గట్టిగా పలికింది.

"ఆఁ ఉన్నాయి కాని, నువ్వు కొనలేవు."

"ఏం?"

"ధరలు పెరిగి పోయినాయి!"

"అబ్బా! అయితే, [illegible]

రక్షించమని వేడుకుంటున్నారు.

ఇంతమంది నిండు పసుపు, కుంకుమలతో శివాలాడుతుంటే, గంగ మాత్రం వాటి మీద నమ్మకం లేక, మామూలుగా చిన్న బొట్టు నొసట దిద్దుకుంది. తుఫాను అని చెప్పినా వినకుండా వెళ్ళి పోయిన భర్తను రక్షించమని మనసులో దైవాన్ని ధ్యానించుకుంది.

ఆ బాధతోనే గంగ ప్రొద్దుటి నుంచి పచ్చి మంచినీళ్ళయినా ముట్టలేదు. ఆకలితో బాధ పడుతూనే పొయ్యిలో అగ్గి రాజేసేందుకై పొరుగింటికి అగ్గి నిప్పు కోసం చిన్న పెంకు తీసుకుని వెళ్ళింది.

గంగ ప్రవర్తన ఇరుగు పొరుగు వాళ్ళ కేం నచ్చ లేదు. అందులో ఒకామె కోపంగా ముందుకురికి, గంగ బుగ్గపై పొడిచి, "నా సవితి! నీ మొగుడు సంద్రంపై ఏట కెళ్తే పొరిగింట్లో అగ్గిపెట్టె కెళ్ళచ్చా? పోతావా? లేదా?" అని తిట్టింది.

గంగ తనింట్లోకి పోయి, జరిగిన అవమానానికి బాధ పడుతూ కుక్కి మంచంపై వాలింది. బయట వర్షంతో హోరుమని గాలి వీస్తూంది. గంగ కడుపులో ఆకలి దహించుకు పోతూంది. ఒళ్ళంతా నీరసంగా ఉంది. చిన్నగా కలత నిద్ర పట్టింది. . .


హోరు గాలి వర్షంతో, ఎడా పెడా దెబ్బలతో తొణికిసలాడి వెళ్ళిన పడవలన్నీ సముద్రంలో మునిగిపోయాయి. మనుషులు చెల్లా చెదరై పోయి, శక్తి ఉన్నంతవరకు ఈత కొడుతున్నారు.

అందరి లాగే ముత్యాలుకూడా ఈత కొడుతున్నాడు. అలిసిపోయే స్థితికి వచ్చాడు. గుక్క తిప్పుకోలేక నీళ్ళు తాగేస్తున్నాడు.

అదృష్టం కొద్ది ముత్యాలుకు దగ్గరగా పడవ చెక్క తేలుతూంది. ముత్యాలు ఆ చెక్కను చేరి, మీద కూర్చుని, ఆయాసం తీర్చుకున్నాడు. నెమ్మదిగా తేరుకుని, సముద్రపు ఒడ్డుకు చేరేందుకు మార్గం కోసం చేతులతో నీటిని వెనక్కి నెట్టుతూ, తీరానికి దగ్గరలో వచ్చేస్తున్నాడు.

ముత్యాలు రాక కోసం రాతి బండపై గంగ నిలుచుని, తన భర్త వస్తున్నాడనే సంతోషంతో రెండు చేతులు రమ్మన్నట్టుగా ఊపుతూ అమితానందంతో పిలుస్తూంది. . . అంతలో కల చెదిరిపోయి, ఉలిక్కి పడి చూసింది గంగ. నాగులు తన మీద పడి, ముద్దు పెట్టుకుని బలాత్కరించ బోతున్నాడు.

"ఛీ. . . ఎదవ సచ్చినోడా! ఒదులు . . .!" అంటూ నాగులుతో పెనగులాడింది గంగ.



గీతల ఊసులు — చిత్రం—ఇ. గోపాలరావు (పొన్నెకలు)

అయినా, నాగులు వదల్లేదు. నాగులు చెయ్యిని గంగ నోటికి అంది పుచ్చుకుని కసిగా కొరికింది. దెబ్బతో నాగులు పట్టు వదిలేశాడు. గంగ కింది కురికి పొయ్యి దగ్గరున్న గొట్టంతో శక్తి కొలది నాగులు తలపై బాది, తడబడుతూ బయటికి వచ్చింది. అంతా చీకటి.

గంగ తిన్నగా సముద్రం ఒడ్డుకి దెయ్యంలా పరుగెత్తింది.

వాన వెలిసింది. కాని, ఆ రాత్రంతా రాతి బండపై ఒంటరిగా గంగ గడిపింది. ఎవరాగినా నేను ఆగనంటూ సూర్యు డుదయించాడు.

తన మావ, రాక కోసం నిరీక్షించింది. అయినా, వాళ్ళు వచ్చే సూచన కనిపించ లేదు. గంగకు మాత్రం కలలో జరిగి నట్టుగా తన భర్త తిరిగి వస్తాడనే గట్టి నమ్మకంతో ఆకలి దప్పులు మరిచి పోయి ఎదురు చూస్తుంది.

మధ్యాహ్నానికి సముద్రపు ఒడ్డుకి రెండు శవాలు కొట్టుకు వచ్చాయి. గంగ ఆదుర్దాగా పిచ్చి కేకలు వేస్తూ, శవాల వద్దకు వచ్చింది. కాని, వారిలో ముత్యాలు లేడు. భయంతో కేకలు పెట్టి ఏడుస్తూంది. ఆ ఏడుపు విని అటుగా వచ్చిన వారిలో ఆడవాళ్ళు తమ భర్తల్ని పోల్చుకుని, మీద పడి భోరున శోకాలు మొదలు పెట్టారు.

అంతలో జాలర్లంతా అక్కడకు చేరారు. నాగులు తలకి, చేతికి కట్టు కటుకుని వచ్చాడు. నాగులుకి గంగపై కసి తీరక, తన చేతికి చిక్కలేదనే కక్షతో "ఇదిగో—ఇక్కడుంద్రా గంగి. . .!" అంటూ గంగ జుట్టు పట్టుకుని "ముందు దీని పని పట్టండ్రా. . ." అని, ఉసి కొలిపాడు.

అందులో ఒక బలిష్ఠమైన ఆడదాన్ని చూసి, నాగులు కన్ను గీటాడు. వెంటనే ఆమె తలవిరబోసుకుని, పూనకం పట్టిన దానిలా చుట్టూ ఊగుతూ చేతు లెత్తి, "హే... హే... హే... గంగమ్మతల్లి న్రా...! అమ్మోర్ని... అమ్మోర్ని... ఊఁ... ఊఁ..." అని కేక లేసింది.

అంతలోనే కొందరు పేరంటాళ్ళు, పసుపు కుంకాలు దగ్గిరా తెచ్చి, పూనకం మనిషికి పసుపు రాసి, బొట్టు పెట్టి అగ్గి నిప్పంపై గుగ్గిలం పొగ వేశారు.

పూనకం మనిషి చేతిలో ఉన్న వేప రెబ్బలతో ఝళిపిస్తూ, "నేను అమ్మతల్లి అంకమ్మతల్లోయ్ . . . మహాంకాళి మర్లమ్మతల్లోయ్. . . ఎత్తుకు పోయే యెర్రమ్మతల్లోయ్. . . సమలి మింగే సౌభాగ్యమ్మతల్లోయ్ . . . పగ బట్టిన పరదేశమ్మతల్లోయ్ . . . మీలో గంగనే పవితి నన్ను కొలవ లేదు. తెల్లారి లేగిసి తలారా తానమాడి, పసుపు కుంకా పెట్టుకోలేదు. నా కోసం నిరాగ ముండనేదు. అందుకే మీ మొగుళ్ళ కీ చిక్కు వచ్చింది. . ." అని ఊగుతూ శివా లాడుతూ అరుస్తూంది.

నాగులు ముందుకి వచ్చి, "అదే, తల్లీ! మా సత్తెమైన, తల్లీ! నిజం పలికింది, తల్లీ! గుగ్గిలం బాగా దూప మేయుండ్రా. ఆ గంగి చేసిందానికి మన వాళ్ళ శవాలు తిరిగొచ్చాయి. . ." పెద్దగా అరిచాడు.

పూనకం మనిషి, "ఆఁ. . .! గంగిని పిచ్చిదానిలా రాళ్ళతో కొట్టి, ఊళ్ళో ఉండనియ్యకుండా తగిలెయ్యండి. హో... హో. . ." అంటూ ఒళ్ళును కుదుపుకుంటూ, "బలి. . .బలి. . ." అని పళ్ళు పటపట కొరికింది.

అందరూ, "అలాగే, తల్లీ! ఆ గంగిని తన్ని తగిలేసి, ఉపాసాలతో నీ. . . ద్దా... గొర్రెపోతుని, బలిసిన పందిని బలిచ్చేత్తాం. తల్లీ! మిగిలి వోళ్ళనైనా బతికించి తీసుకురా, తల్లీ. . .! మా తప్పులు క్షమించు, తల్లీ! మమ్మల్ని కాపాడు, తల్లీ!" అంటూ మరి కొంత గుగ్గిలం పొగ వేశారు.

పూనకం విడిచింది.

అంతా గుంపుగా గంగ దగ్గరకు చేరారు. నాగులు గంగ జుట్టు పట్టి ఈడ్చుకు పోతూ కసి తీరా కొట్టి తోశాడు.

మిగిలిన వాళ్ళు కాకుల్లాగా అరుస్తూ తలో దెబ్బ కొట్టారు.


"సీ! పోతావా లేదా!" అని వెంట తరిమా రందరూ.

గంగ జుట్టు ముడి విడిపోయింది. శరీరం నిండా ఇసుక అంటుకుంది. రవిక, చీర పీలికలుగా చినిగిపోయాయి. గంగ వాళ్ళకు చేతులెత్తి దండం పెడుతూ, వెక్కి వెక్కి ఏడుస్తూ, "నన్ను కొట్టకండి, కొట్టకండి తుఫాను వస్తుందని నేను ముందే చెప్పాను. నా మాట ఎవరూ లెక్క చేయలేదు. నా మూలంగా ఏం పాపం జరుగ లేదు. . ." పిచ్చి దానిలా ఏడిచింది.

చేసేదిలేక, వాళ్ళ పోరు పడలేక వెర్రిదానిలా సముద్ర పొడ్డుంటే పరుగెడుతూంది.

కుల పెద్ద నాగులు అదే అదునుగా ఎంచి వాళ్ళను ఉసి గొలుపుతూ రెచ్చ గొట్టే మాటలతో జాలర్ల హృదయాలను రేకెత్తించాడు.

మళ్ళా వాళ్ళ ఉద్రేకం అణుకోలేక గంగకు రాళ్ళు రువ్వారు.



ఆకుల నడుమ — ఫోటో—జి. నరసింగరావు (హైదరాబాదు)

గంగకు తగిలిన దెబ్బలకు తల పైన, పొట్ట నుండి, శరీరంపై అక్కడక్కడ రక్తం కారసాగింది. బాధతో కుమిలి కుమిలి ఏడుస్తూ, కారే రక్తాన్ని కొంగుతో తుడుచుకుంటూ నడిచే ఓపిక లేక మోకాళ్ళతో బంగురుతోంది. అయినా, కొంతమంది వింత జంతువుని తరిమినట్లు తరిమారు.

ఇక ఓపిక లేక బల్లిలా ఇసుకకు కొట్టుకుపోయి, కళ్ళలో ప్రాణం నింపుకుని చావలేక మావయ్య కోసం బ్రతికి ఉంది. అంతలో సముద్ర పొడ్డునే కెరటాలపై పడిన చెక్క తేలుతూ ఒడ్డుకు చేరుకుంటుంది. దానిపై ముత్యాలు అంటుకుపోయి ఒడ్డుకు చేరుకుంటున్నాడు. తన శరీరమంతా తడిసి ఒలిచి పోయి ఉంది. చెక్కను వదిలి నీరసంగా లేచి నిలుచున్నాడు. వెర్రి వాడిలా వింత చూపులతో తడబడుతూ అడుగులు ముందుకు వేశాడు.

ఓపిక లేని గంగ అంత బాధలోను చివరి ఆశ పుంజుకుంటూ ముత్యాలుని చూసి, ఉప్పొంగే సంతోషంతో, "మా... వొచ్చాడు... మా... వొచ్చాడు. అని పెద్ద కేకలు వేస్తూ పడుతూ లేస్తూ ముత్యాలు కాళ్ళపై బడి, నీవే దిక్కని దీనంగా భర్త మొహం వైపు తేర్చి చూసింది.

కిమ్మనకుండా జాలర్లంతా ఒడ్డునే గుంపుగా నిలుచున్నారు.

గంగ పొడారిన గొంతుతో "మా. . .మా. . .మా. . .మా" అని ఏదో చెప్పబోయి చెప్పలేక, తనకు కారే రక్తాల వంక చూపుడు వేలుతో చూపి, తరవాత వాళ్ళ జాతి గుంపు వంక చూపించి, పెదవుల వణుకుతో దుఃఖం పెల్లుబికి వెక్కి వెక్కి ఏడ్చింది.

> అతి నికృష్టమైన మనస్సు అతి నికృష్టమైన ఆనందం పొందడానికి ఉపయోగించుకొనే సాధనమే ప్రతీకారం.
>
> —జ్యువెనాల్
>
> * * *
>
> కేవలం స్వార్థప్రయోజనం మాత్రమే ప్రపంచమంతటినీ శాసిస్తుంది.
>
> —షిల్లర్

ముత్యాలు ముఖం చిట్లించి "పో. . . యే. . . నాయాలా! నువ్వు ఆచారంగా ఉంటే నాకీ గతి పట్టేదా? నీ మొకం నాకు సూపనాక. నీ వల్ల మన జాతికే చానా గోరం జరిగిపోనాది. ఎల్లిపో. . . నా కాడ్నుంచి ఎల్లిపో. . ." చీదరించుకున్నాడు.

ఎవరి కోసమైతే ఎదురు చూసిందో అతడే తనను నిందించడం భరించలేకపోయింది. ఉవ్వెత్తుగా వచ్చే పెద్ద కెరటం రాతిబండకు తగిలి తునాతునకలై తుంపర్లుగా చెదిరి పోయింది. గంగ మనసు అంతే అయింది.

"మా. . .మా. . . నేను ధర్మంకి ద్రోహం చేయనేదు. నాయ్యాన్ని ఈడుకోనేదు. మూడాచారాలు మాని నీతిని ఈడకుండా మసిలాను. నది మంచి కన్నెదట కనిపించే మంచైనా అది చెడంటే, సరేనని లోకంలో నా పొతం ఎవరింటారు? నాగులుకి నేను ఇష్టపడనేదని కుల పెద్ద గనక తన స్వార్థం కోసం నువ్వు ఏటలో ఉండగా బలాత్కరించాడు మావా! నేను లొంగిన జాదని వరుసలు తీస్తే, ఇదంతా నా వల్లే వచ్చిందని, మన జాతోళ్ళను నమ్మించి ఈ తీరికి తెచ్చాడు. మావా! నీ సుముగడ తప్ప నాకే పాపం తెల్దు మావా! మన జాతోళ్ళంతా నన్ను అరదం చేసుకోక పోయినా, నువ్వన్నా అరదం చేసుకుని ఆదరిత్తావనుకున్నాను. కడసారి వరకు నీ కోసం, నువ్వొత్తావనే ఆశతో ఎదురు సూత్తున్నాను. కాని, ఇంక నేను ఎవురి కోసం బతకాలి? ఎందుకు బతకాలి? తెలిసి తెలీకో నా వల్లే ఈ తప్పు జరిగితే మన్నించు మా. . .మా. . ." అంటూ, ముత్యాలు కాళ్ళపై ఒరిగి పోయింది గంగ.

ముత్యాలు మనసు చిదిగిన అద్దంగా మారి, ప్రతిబింబంగా గంగ వికృతాకారం కనిపించింది. కాళ్ళపై పడిపోయిన గంగను పట్టుకుని లేపబోయాడు. గంగలో చలనంలేక కనురెప్పలు మూయకుండా చూస్తోంది. ఆమె నిష్కల్మషమైన, ప్రశాంతమైన ముఖం ముత్తెపు చిప్పలో దాగిన ఆణిముత్యంలా ముత్యాలుకి కనిపించింది. తను లేంది నే నెందు కనుకున్నాడు. గంగ ఒంటి మీద రక్తం మరక వంక, ఒడ్డునున్న తన జాతి వార వంక జాలిలేని జాలర్ల వంక చూసి, "ఒరే నాగులా! నా చేత తాగించి, గంగకు కొంటి మబ్బయ్యకు లంకు గట్టి అన్నీ చెప్పావే! నేను అనుమానంతో తేటనీటి లాంటి గంగ మనసు మలినం చేశాన్రా! అదే అదునుగా చూసుకుని, నా పెళ్ళాం మాట నమ్మద్దని రాత్రి పారా కొట్టు దగ్గిర తుపానుకి భయపడ్డం మన కులాచారానికి విరుద్ధమన్నావు రా! నన్ను నమ్ముకున్న గంగి మాట కంటే నీ మాటే నమ్మాన్రా? నమ్మినందుకు నన్ను లేకుండా చేసి నా పెళ్ళాన్ని బలత్కరిత్తావురా! నీకు లొంగ నేదని దాన్ని పిచ్చిదాన్నిగా చేసి, జాతోళకు విరుద్ధంగా ఉందని నమ్మించి, దాన్ని కొట్టించి చావు గతి పట్టించావా నాగులా! కాకులలో కోయిల జీవించ లేదురా! నేను మన మూఢత్వానికి అడ్డుగుడ్డై తృప్తిమంది పొవద్దన్న గంగ కోర్కెకు ఎదురీది అనిపోయిన గుండెతో నా గంగి మొకం సరిగా సూసేందుకే బతికి తిరిగొచ్చాననా! మా కష్టం, కసి తీరిందా? ...నా మూఢత్వానికి బలయి పోయిందిరా! ఓరే నాగులా! కుల పెద్దవనే స్వార్థంతో గద్దగా తయారై జాతోళ్ళు అన్యాయం చేయకురా. ." అంటూ ముత్యాలు చిరాకుతో కళ్ళు మూశాడు మృత్యువులోకి.